W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

1-5-2025





02

## కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ బుధవారం పదవీ విరమణ పొందిన ఏఎస్సై సోమే శ్వర రావును జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏఎస్సైగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన సోమేశ్వరరావును ఎస్పీ ఘనంగా సత్కరించారు.



04

## ప్రతి కుటుంబాన్ని అండగా ఉంటాం

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామినిచ్చారు. రాష్ట్రంలోని నిరుపేదలకు వైద్య సహాయం నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలో రూ.1070 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.



# పదిలో ఖమ్మం

# 97 శాతం



ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ఖమ్మం జిల్లా తన స్థానాన్ని మరింత బలంగా నిలబెట్టుకుంది. జిల్లా మొత్తంగా 97.28 శాతం ఉత్తీర్ణత నమోదు చేయడం విశేషం. ఇది రాష్ట్ర సగటు కంటే నాలుగు శాతాలు ఎక్కువ. ఇది ఖమ్మం జిల్లాలోని విద్యా పరిపక్వతకు నిదర్శనం.

ఖమ్మం, మహా



09

## ఫలించిన బీఆర్ఎస్ పోరాటం

దేశవ్యాప్తంగా జనాభా లెక్కలను సేకరించేటప్పుడు, దాంతో పాటుగా కులాల గణనను కూడా చేపట్టాల ని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయ పూర్వకంగా స్వాగతించారు.ఇది బీఆర్ఎస్ విజయమని, బీసీల ఐకమత్యానికి ఒక ప్రబల నిదర్శనమని వ్యాఖ్యానించారు.

## వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి



**చింతకాని - మహా:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మధిర నియోజకవర్గం చింతకాని మండలం కొదుమూరులో జరిగిన కన్నేటి సురేష్ వివాహానికి, ఖమ్మం నియోజకవర్గం మేకల బిక్షమయ్య నగర్ లోని ఎంబి గార్డెన్స్ , పాలేరు నియోజకవర్గం వెంకటగిరి క్రాస్ రోడ్డులోని శ్రీ హర్ష కన్వెన్షన్, దానవాయిగూడెంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్, కస్నా తండాలో తెల్లబోయిన రత్నాకర్ వివాహ వేడుకకు, రెడ్డిపల్లిలోని అమ్మ ఫంక్షన్ హాల్లో జరిగిన ఓ వివాహ వేడుకకు అదేవిధంగా కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

## జిల్లాలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి పర్యటన



**ఖమ్మం - మహా:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి బుధవారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మాధవికి ఘన స్వాగతం పలికారు. తొలుత బైపాస్ రోడ్డులోని రాపర్తినగర్ సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బిజేపీ శ్రేణులకి పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. అనంతరం మధవి, కోటేశ్వర రావులు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాధవిని శాలువాతో సత్కరించి ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని అందాజేశారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు కొటేశ్వర రావు ఆధ్వర్యంలో నగరంలోని హెటల్ మినార్ గ్రాండ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా రాజకీయలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ఉగ్ర దాడిపై మాట్లాడారు. అనంతరం కృషి భవన్ కూడలిలో పాకిస్తాన్ జెండాను కాళ్లతో తొక్కుతూ ఉగ్రవాదం నశించాలి అని నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తా వెంకటేశ్వరావు , మంద సరస్వతి, వేల్పుల సుధాకర్ , నీరుకొండ ఉషారాణి, నల్లగట్టు ప్రవీణ్ కుమార్,గుగులోతు నాగేశ్వరావు, అల్లిక అంజయ్య, విజయ రెడ్డి , అనిత , దొడ్డ అరుణ , బందారు నరేష్, తోడుపునూరి రవీందర్ , రవి రాథోడ్, ,నెల్లూరు బెనర్జీ ,గడీలనరేష్, అంకతి పాపారావు,కుమిలి శ్రీనివాస్, మాధవ్, మణి, కొమ్మ మధు ,దాసు, రజనీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 30 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ బుధవారం పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ సోమేశ్వర రావును జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏఎస్సైగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన సోమేశ్వరరావును ఎస్పీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు. గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ,పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో విధులను నిర్వర్తించి పదవీ విరమణ పొందిన సోమేశ్వరరావు సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షులు ఏసోబు మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.








# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు
- ప్రభుత్వ పరిధిలో అత్యధికంగా రైస్ మిల్లులు మిల్లింగ్ చేసేలా చర్యలు
- ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల

**ఖమ్మం, ఏప్రిల్ -30:మహా:** యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా ఠిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, 137.10 ఎల్.ఎం.టి. ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70.13 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19.60 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతా అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు, పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు.

# రైతులకు ఇబ్బందులు కలగకూడదు

## వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పాయం




**మణుగూరు, మహా:** మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వ్యవసాయ శాఖ అధికారులతో మంగళవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని రైతులకు అందించే సేవలు పై మాట్లాడారు. వర్షాకాలంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందించిన కార్యక్రమాలు రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా, సన్న బియ్యానికి రూ,500 ల బోనస్, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇలా అనేక విషయాలపై చర్చించారు. అదేవిధంగా నియోజకవర్గంలో అన్ని మండలాలలో సకాలంలో ఎరువులు విత్తనాలు రైతులకు ఏది అవసరం అనేదానిపై ప్రత్యేక దృష్టికి పెట్టాలన్నారు. రైతులకు వ్యవసాయ శాఖ అధికారులకు అభినవ సంబంధాలు ఉంటాయని వాటిని ఎప్పటికీ అదేవిధంగా కొనసాగించాలని రైతులకు కష్టం కలగకుండా మెరుగైన సేవలు అందించాలన్నారు. అగ్రికల్చర్ ఏడిఏ తాతారావు,పిఏసిఎస్ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి,నియోజకవర్గస్థాయి వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ని మించిన ఘనుడు రేవంత్

- మాటలు తప్ప చేతల్లో కనిపించని అభివృద్ధి
- ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో అభివృద్ధి ఎక్కడ?
- దేశంలో ఉగ్రవాదులకి మద్దతు.. రాష్ట్రంలో నిరంకుష పాలన .
- ఇది కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న తీరు
- విలేకర్ల సమావేశంలొ బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి ధ్వజం
- మాదకద్రవ్యాలకు నిలయంగా మారిన ఖమ్మం
- మంత్రుల అండతో పక్కదారి పడుతున్న నిజనిజాలు
- జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆగ్రహం





**ఖమ్మం - మహా:** మాయమాటలు చెప్పి జనాలను మభ్యపెట్టడంలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ను మించిపోయారని భారతీయ జనతా పార్టీ తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి ధ్వజమెత్తారు. ఖమ్మం నగరంలోని హొటల్ మినార్ గ్రాండ్ లో ఆపార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కొటేశ్వర రావుతో కలిసి బుధవారం ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పంటలను మద్దతు ధరకె కొనుగోలు చేసెందుకు కేంద్రం సిద్దంగా ఉన్నప్పటికి మిల్లర్లతో కుమ్మక్కై ధాన్యం కొనుగొలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఉప ముఖ్యమంత్రితో పాటు ఇద్దరు మొత్తం ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ది మాత్రం కనుచూపు మేర కనిపించడంలేదని ఎద్దేవా చేశారు. ఇక ఇందిరమ్మ ఇల్లు అంటూ ప్రగల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ నేతలే తమకు రాలేదంటూ ఆత్మహత్యా యత్నాలకు పాల్పడుతున్న సంఘటనలు సిగ్గుచేటుగా కంపిస్తుందని, గత కొద్ది రొజుల క్రితం మాజీ ఎంపీపీ ఆత్మహత్యా యత్నానికి పాల్పడటమే అందుకు నిదర్శనమన్నారు. ఆడవాళ్లకు తులం బంగారం, పెంచన్లు పెంచుతామని ఇచ్చిన హామీ, రైతు కూలీలూ, ఆడపిల్లలు ఇల ఏ ఒక్కరికీ ఇచ్చిన హామిని అయినా పూర్తి స్థాయిలో నెరవెర్చారా అని ప్రశ్నిచారు. అతి తక్కువ కాలంలో ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని చురకలు అంటించారు. పార్టీ కార్యక్రమాలకు ఢిల్లికి రాష్ట్ర ప్రజల సొమ్ముని దొచి పెట్టడం ఇకనైన ఆపి ప్రజా సమస్యలు, ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని సుచించారు. అనంతరం జిల్లా అధక్షులు నెల్లూరి కోటేశ్వర రావు మాట్లాదుతూ జిల్లాలో విచ్చలవిడిగా మాధకద్రవ్యాల వినియోగం కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి నియొజకవర్గంలోని బోనకల్ మండలంలో గంజాయి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతోందని, రాజకీయాలకు తలొగ్గి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నరని ఆరోపించారు. అడప దడపా కిలో, రెండు కిలోల గంజాయిని పట్టుకుంటూ ఎక్సైజ్ శాఖ అధికారులు కాంగ్రెస్ పాలకుల అడుగులకు మడుగులు తొక్కుతున్నారని విమర్శించారు. జిల్లాలో రొజు రొజూకీ అరాచకాలు పెరిగిపొతున్నయని మంత్రుల అండతొనే ఈ కార్యకలాపలు జరుగుతున్నాయని ఆరోపించారు. 15 రోజుల క్రితం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వరి కల్లాలను సందర్శిస్తే రైతుల వేధన విస్తుపొయేదిగా ఉందని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన కనీస స్పందన లేకుండా పొయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఏడ్పిస్తే ఆ ఉసురు రాష్ట్రానికి తగులుతుందని, ఇకనైనా ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టి ప్రజా సంక్షేమానికి పాటుపడాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తా వెంకటేశ్వరావు , మంద సరస్వతి, వేల్పుల సుధాకర్ , నీరుకొండ ఉషారాణి, నల్లగట్టు ప్రవీణ్ కుమార్,గుగులోతు నాగేశ్వరరావు, అల్లిక అంజయ్య, విజయ రెడ్డి , అనిత , దొడ్డ అరుణ , బండారు నరేష్, తోడుపునూరి రవీందర్ , రవి రాథోడ్, ,నెల్లూరు బెనర్జీ ,గడీలనరేష్, అంకతి పాపారావు,కుమిలి శ్రీనివాస్, మాధవ్, మణి, కొమ్మ మధు ,దాసు, రజనీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు సన్మానం



**ఖమ్మం - మహా:** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీ ల్ దత్ పూల మాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

## స్కూల్ విద్యార్థులను అభినందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం - మహా:** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించిన శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాల విద్యార్థులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు దిక్సూచి పాత్ర పోషించారని అన్నారు. మొత్తం 54 మంది విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి, మార్గనిర్దేశనం చేయడం ఉపాధ్యాయుల బాధ్యతగా తీసుకొని ఉత్తమ ఫలితాలకు కృషి చేశారని తద్వారా వందశాతం ఉత్తీర్ణత సాధించారని కొనియాడారు.

## జీతాలు పెంచకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 30 (మహా):** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రమకు గుర్తింపు లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల శ్రమలు గుర్తించి జీతాలు వెంటనే పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. నేడు సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద భారీ నిరసన దీక్షను చేపట్టి అనంతరం హెడ్ ఆఫీస్ ముందు భారీ ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి సింగరేణి కాంట్రాక్టు కార్మికులు యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు పెంచుతున్నామని, శుభవార్త త్వరలోనే చెబుతామని మోసం చేయకుండా కళ్ళ బొల్లి మాటలు ఆపి వెంటనే ప్రకటన చేయాలని కార్మికుల సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారనే ప్రకటన చేయాలని కోరుతూ, దశలవారీగా కాంట్రాక్టు కార్మికులు ఉద్యమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా తెలిపారు. సింగరేణి ప్రధాన అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులకు ఉప ముఖ్యమంత్రికి యూనియన్లన్నింటి తరఫున వినతి పత్రాలు అందచేస్తూ, మన గోడు చెప్పినప్పటికీ త్వరలోనే జీతాలు పెంచుతామని ప్రకటన చేసి సంవత్సరం గడుస్తున్నా , నేటికీ ఒక్క ప్రకటన కూడా జీతాల విషయంలో ఎటువంటి పురోగతి లేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు దూలం శ్రీనివాస్ దూలం శ్రీనివాస్ కే బ్రహ్మచారి డి వీరన్న రాజశేఖర్ చంద్రశేఖర్ సక్రం రాజేష్ శంకర్ విజయ్ ఉప్పెర్ల ప్రశాంత్ శంకర్ మల్లేష్ రవి సమ్మయ్య రాణి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

## భగ్గుమన్న ఖమ్మం ప్రజలు

**ఖమ్మం, ఏప్రిల్ 30.మహా:** జమ్ము కాశ్మీర్‌లోని పెహల్గాం ప్రాంతంలో చోటుచేసుకున్న ఉగ్రదాడిపై ఖమ్మం ప్రజలు భగ్గుమన్నారు. బుధవారం నాడు నగరంలోని వైరా రోడ్డులో ఉన్న తనిష్క్ జువెలరీ సమీపంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విస్తృతంగా నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాకిస్తాన్ జెండాను కాలితో తొక్కుతూ "ఉగ్రవాదాన్ని నశింపజేయాలి", "పాక్ మూర?త్వానికి చివరిరోజు దగ్గరపడింది" అంటూ నినాదాలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యదర్శి కొల్లూ మాధవి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రతా దళాలపై జరిగే దాడులను సమాజం తట్టుకోదని, భారత్‌ను దెబ్బతీసే ప్రయత్నం చేస్తే పాకిస్తాన్ మూల్యం చెల్లించాల్సిందేనని హెచ్చరించారు. "ఇది పాక్ అసమర్థ నాయకత్వానికి పరాకాష్ట. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్‌లో ఉద్రుతిని రెచ్చగొట్టే కుట్రకు ఇది నిదర్శనం. కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుంది. ఈ దాడికి పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదు" అని కొల్లూ మాధవి ఘాటుగా స్పందించారు. గుత్తా వెంకటేశ్వరరావు, మంద సరస్వతి, వేల్పుల సుధాకర్, నీరుకొండ ఉషారాణి, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, గుగులోతు నాగేశ్వరరావు, అల్లిక అంజయ్య, విజయరెడ్డి, అనిత, దొడ్డ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అమలుపై సమీక్ష



**ఖమ్మం, ఏప్రిల్ 30:మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ప్రధాని గృహయోజన 2.0, ఇందిరమ్మ గృహపథకం, రాజీవ్ యువ వికాసం వంటి ప్రభుత్వ ప్రధాన సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సహాయ మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన, వార్డు అధికారి, సంబంధిత విభాగాల కార్యదర్శులు హాజరయ్యారు. ఈ పథకం క్రింద జరుగుతున్న ఇంటి సర్వేలు, అర్హుల ఎంపిక, నిర్మాణాల పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి అర్హునికి మౌలిక వసతులతో కూడిన గృహం అందేలా చర్యలు తీసుకోవాలని, కట్టుబాటుగా పనులను నడిపించాలని కమిషనర్ ఆదేశించారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి సంబంధించిన లబ్దిదారుల భౌతిక పరిస్థితులు, స్థల పరిమితులపై కూడా సమీక్ష కొనసాగింది. అవసరమైన స్థలాలు, కట్టడాల పురోగతిని పర్యవేక్షించాలని, జాప్యం లేకుండా ముందుకు సాగించాలని సూచించారు.

## కార్మికుల శ్రమే అభివృద్ధికి మూలస్తంభం



**ఖమ్మం - మహా:** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కార్మిక కుటుంబాలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియా కు ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు. కార్మికులు దేశ నిర్మాణ శిల్పులని వారి శ్రమ లేకుండా అభివృద్ధి అసాధ్యమని పేర్కొన్నారు. కార్మికులు పని చేసే ప్రతిచోటా వారి వంతు శ్రమ, అంకితభావం నిండి ఉందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రాణవాయువులా పనిచేసే ఈ వర్గాన్ని గుర్తించి, వారి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పదిహేను, పదిహేడవ లోక్ సభల్లో తాను కార్మికుల హక్కుల కోసం, సింగరేణి సమస్యలు పైన లోక్ సభలో మాట్లాడటం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## పది ఫలితాలలో రాహుల్ విజ్ఞాన్ విజయభేరి



బిట్రగుంట లాస్యలహరి... 564



గోగినేని వెస్లీ ..545



జవ్వాది స్నేహ శ్రీ..543

**చర్ల, మహా:** పదవ తరగతి ఫలితాలలో చర్ల రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విజయభేరి మ్రోగించింది.వంద శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటింది. అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల గా రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం నిలిచింది. అత్యధికంగా బిట్రగుంట లాస్యలహరి 564 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం పొందగా గోగినేని వెస్లీ 545 పొంది పాఠశాల ద్వితీయ స్థానం, జవ్వాది స్నేహశ్రీ 543 తృతీయ స్థానం సాధించారు. 500కు పైగా మార్కులు 25 మంది సాధించారు. ఘన విజయాన్ని సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ డి ఎన్ కుమార్ , డాక్టర్ ప్రతిభ ,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.వి.పి.సి శాస్త్రి,కొసరాజు హరిచరణ్ , ప్రిన్సిపాల్ వర్మ రాజు అభినందనలు తెలియజేశారు.

# ప్రతి కుటుంబాన్ని అండగా ఉంటాం

- ప్రతి కుటుంబాన్ని అండగా ఉంటాం.. సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద రూ.1070 కోట్ల ఆర్థిక సహాయం..
- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 71 మంది లబ్ధిదారులకు రూ.23.33 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి



**కూసుమంచి, ఏప్రిల్ -30, మహా:** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామినిచ్చారు. రాష్ట్రంలోని నిరుపేదలకు వైద్య సహాయం నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలో రూ.1070 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, కూసుమంచి క్యాంపు కార్యాలయంలో 71 మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 23 లక్షల 33 వేల రూపాయలు, 35 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల చొప్పున కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదవాడికి అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఆనాడు పాలించిన పాలకులు 10 సంవత్సరాలలో వైద్యం పట్ల ఎప్పుడూ మనం ఇచ్చిన నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద సుమారు 1070 కోట్ల రూపాయలను పేదల వైద్య ఖర్చుల నిమిత్తం పంపిణీ చేశామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున రిలీఫ్ ఫండ్ ఇవ్వడం ఇదే మొదటిసారి అని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 71 మంది లబ్దిదారులకు 23 లక్షల 33 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను, కళ్యాణలక్ష్మి పథకం క్రింద 35 మంది లబ్దిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, కూసుమంచి మండల ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో గ్లోబల్ స్కూల్ ప్రభంజనం

- 584 మార్కులతో భువనశ్రీకి జిల్లాలో రెండవ ర్యాంక్, డివిజన్ లోనే ప్రథమ ర్యాంక్
- 9మందికి పైగా 500 మార్కులు..నూరు శాతం విద్యార్థులు పాస్





**కూసుమంచి, ఏప్రిల్ 30, మహా:** పదో తరగతి ఫలితాల్లో కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ స్కూల్ ప్రభంజనం సృష్టించింది. అత్యధిక మార్కులతో డివిజన్ లో ప్రథమ స్థానం, జిల్లాలో రెండో స్థానం నిలిచి సత్తా చాటింది. మా మాటలతో కాదు... మా ఫలితాలే మాకు నిదర్శనం అంటూ.. నిబద్ధత, ప్రణాళికలతో సాధించే ఫలితాలే నిలువుటద్దం అంటూ విజయదుందుభి మోగించింది. బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ స్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణులైనారు. వాచేపల్లి భువన శ్రీకి(గట్టుసింగారం) 584 మార్కులు సాధించి ఖమ్మం జిల్లాలోనే రెండవ ర్యాంక్ సాధించింది. అంతే కాకుండా పాలేరు డివిజన్ లో మొదటి ర్యాంక్ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకూ మంచి పేరు తెచ్చింది.. అలాగే చింతలపాటి శ్రీజ 556(జీళ్ళచెరువు), వీ శిరీష 543(గట్టసింగారం), గార్లపాటి శివాణి 541(చౌటపల్లి), ఎండీ అస్మ షాగుఫ్త530(కూసుమంచి), ఎం కీర్తి 525(పోచారం), వీ చత్రపతి 523(కొత్త తండా),బీ శ్యామ్ 515(చేగొమ్మ), పీ ఉదయ్ 501(మంగలితండా) మార్కులు సాధించారు. 9మంది విద్యార్థులు 500మందికి పైగా మార్కులు సాధించారు. కూసుమంచి మండల కేంద్రంలో 2011 సంవత్సరంలో గ్లోబల్,రెయిన్ బో స్కూల్ ను స్థాపించన దగ్గర నుంచి ఇప్పటి వరకు పదోతరగతి పరీక్షల ఫలితాల్లో ఓటమి అంటూ తెలియదు. 14సంవత్సరాలుగా ప్రతి ఏడాది నూరు శాతం ఫలితాలు వస్తున్నాయి.

# వరి పండించిన రైతులని ఆదుకోవాలి

## రెవిన్యూ మంత్రి పొంగులేటికి వినతి చేసిన సీపీఎం




**కూసుమంచి, ఏప్రిల్ 30, మహా:** వరి పండించిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సీపీఎం అనుబంధ తెలంగాణ రైతు సంఘం నాయకులు కోరారు. బుధవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంకు వచ్చిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని రైతు సంఘం నాయకులు కలిసి వినతి చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కూసుమంచి మండలంలో ఈ సంవత్సరం యాసంగి పంటగా 16 వేల ఎకరాల్లో వరి పండించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పగా సన్న వడ్లను పండించాలని రైతులు ఎకరాకి ముప్పు 40 బస్తాల వరకు పంటను పండించారని, అట్టి పంటను రైతులు అనేక కష్టాలు పడి ఆరబెట్టి ఐకెపి ద్వారా ప్రభుత్వానికి అమ్ముటకు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి వడ్లను సక్రమంగా కాటాలేయకుండా లారీలు లేవని, బస్తాలు లేవని రైతుల్ని తీవ్ర ఇబ్బందులు పాలు చేస్తున్నారని, కొనుగోలు ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. ఈ రోజు కూసుమంచి మండలంలో అకాల వర్షానికి వరి పంట తడిసిపోయి, దెబ్బతినేటట్టు ఉందన్నారు. పంట సరిగా ఎండ లేదని, క్వింటాకు ఆరేడు కేజీలు తరుగు తీస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . కాంటాలు అయిన వాటికి సంబంధించి బోనస్ లు కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎక్కువ మొత్తంలో లారీలు తీసుకువచ్చి రైతాంగం పండించిన వారిని వెంటనే కాంటాలు వేచి రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ రైతు సంఘం కూసుమంచి మండల కమిటీ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేయగా, ఈ సందర్భంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందిపడకుండా కచ్చితంగా ప్రతి గింజను కొనుగోలు చేస్తామని హామినిచ్చారు. రైతులకు ఏఒక్కరికి కష్టం రాకుండా చూస్తామని హామి నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తోటకూరి రాజశేఖర్, బిక్కసాని గంగాధర్ రావు, శీలం గురుమూర్తి, మల్లెపల్లి మాజీ సర్పంచ్ తాళ్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య ఫలితాలలో తిరుగులేని విజయం సాధించిన గ్రావిటి ప్రీమియర్ స్కూల్

**టేకులపల్లి ఏప్రిల్ 30 (మహా) :** టేకులపల్లి మండలంలోని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ విద్యార్థులు,అద్భుత ఫలితాలు ప్రతి సంవత్సరం లానే ఈ సంవత్సరం కూడా విద్యార్థులు,ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ లో ఏకంగ తొమ్మిది మంది విద్యార్థులు, సీటు సాధించి రికార్డ్ సృష్టించారు. జిల్లాలోని వేరే ఏ స్కూల్ కి సాధ్యం కాని విధంగ,మాకు మేమే సాటి అని రికార్డుల పరంపరను కొనగాగిస్తున్నారు. ఈ పోటీ ప్రపంచంలొ పరీక్ష ఏదైనా సరే, గ్రావిటి ప్రీమియర్ స్కూల్ విద్యార్థులు ముందుంటారని నిరూపిస్తూ.. ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ లోనె కాకుండా నవోదయ ఫలితాల్లో గోల్డ్ మెడల్స్ సాధించి అఖండ ప్రతిభను చాటుతున్నారు. ఈ సందర్భంగా గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ చైర్మన్ బోడ పున్య నాయక్ మాట్లాడుతూ...ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అద్భుతమైన వాతావరణంలో అన్నీ పోటీ పరీక్షలకు గాను విద్యార్థి ఏకాగ్రతతో కూడిన శిక్షణ ఇస్తూ పోటీ ప్రపంచంలో ఎటువంటి పోటీనైనా ఎదుర్కొనే విధంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకొని చిన్న వయస్సు నుండే సమాజంలో విద్యా అవశ్యకాన్ని గుర్తించి పిల్లల భవిష్యత్తు సువర్ణ యుగం చేయడమే ఆశయమని అన్నారు. అంతే కాకుండా విద్యార్థులు సాధించిన ఈ విజయం మరెంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని ముమ్ముందు బ్యాచ్ లను కూడా ఇదే విధంగా శిక్షణతో సీట్లు సాధించే విధంగా తయారు చేయడానికి మా సంస్థ ఎప్పుడు అహర్నిశలు శ్రమ పడుతూనే విద్యార్థుల, ఆశలు చిగురించేలా చేస్తుందని,తలిదండ్రులకు ,విద్యార్థులకు మిఠాయిలు పంచి అభినందించారు. సీటు సాధించిన విద్యార్డులకు యాజమాన్యం,ఉపాధ్యాయులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులొ మరిన్ని విజయాలు సాధించాలని అకాంక్షించారు.

సీటు సాధించిన విద్యార్థులు

1. పూజిత, 2. యోగిత 3.దీక్షిత 4. ధనలక్ష్మి 5.కావ్య 6. యశ్వంత్ 7. జస్వంత్ 8. షరత్ 9. ఛేతన్

## పది ఫలితాలలో మెరిసిన గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులు





**టేకులపల్లి ఏప్రిల్ 30 (మహా):** టేకులపల్లి మండలంలోని గవర్నమెంట్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు పదవ తరగతి ఫలితాలు 100% ఉత్తమ ఫలితాలు సాధించారు హై స్కూల్ హెచ్ఎం మెరుగు శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం వి. హరిణి 546 ఎన్ గీత 545 బి నీరజ్ 530 ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మంచి స్థాయికి చేరుకొని వారి కాలేజీ లలో ఇంటర్మీడియట్ పై చదువులపై మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## అంగనవాడి కేంద్రాలలో మౌలిక వసతులపర్పాటుకు కసరత్తు




**ఖమ్మం - మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య నగరంలోని 6వ డివిజన్‌లో చేపట్టిన విస్తృత పర్యటన స్థానిక సమస్యలపై ఫోకస్ పెడుతూ, ప్రజావసరాలపై కార్యాచరణకు దారితీసింది. అంగనవాడి కేంద్రాల మౌలిక వసతులు, శిశు ఆరోగ్య పరిరక్షణపై అధికారులను ఉద్దేశించి ఆయన చేసిన సూచనలు, ప్రజల ఆరోగ్య ప్రయోజనాల దృష్ట్యా ఓపెన్ జిమ్ ఏర్పాటు ప్రతిపాదన ప్రజల్లో చైతన్యం నింపేలా ఉన్నాయి. ఈ పర్యటనలో ఆయన ప్రదర్శించిన చొరవ స్థానిక పరిపాలనను ఒక దశ ముందుకు నడిపించగలదని వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య బుధవారం 6వ డివిజన్ పరిధిలో పర్యటించారు. స్థానిక అంగనవాడి కేంద్రాలకు ఆయన స్వయంగా వెళ్లి పిల్లలకు అందాల్సిన మౌలిక వసతుల స్థితిగతులను సమీక్షించారు. పరిశుభ్రత, తాగునీటి సరఫరా, విద్యుత్ వసతి, శానిటేషన్ వంటి అంశాలపై నిశితంగా అధ్యయనం చేశారు. పిల్లలు ఆరోగ్యంగా పెరగడానికి అవసరమైన వాతావరణం ఉండాలంటూ, అందుకు తగిన ఏర్పాట్లపై అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అతనిపర్యటన ఈ మౌలిక వసతులపై ప్రభుత్వం కట్టుబాటును నెరవేర్చే దిశగా ముందడుగు వేశినట్టు చెప్పవచ్చు. పిల్లల అభివృద్ధికి అంగనవాడులు కేంద్రబిందువులుగా ఉండాల్సిన నేపథ్యంలో, ఆయన చేసిన పర్యటన స్థానికంగా ప్రశంసలందుకుంది. తర్వాత వాక్కువే ప్రాంగణాన్ని సందర్శించిన కమిషనర్, ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే ఓపెన్ జిమ్ ఏర్పాటు గురించి ఆలోచించారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా, యువతతోపాటు వృద్ధులూ ఉపయోగించుకునేలా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ శాఖ అధికారులకు ప్రత్యేకంగా సూచనలు చేస్తూ, అవసరమైన ఎస్టిమేషన్లు సిద్ధం చేసి వెంటనే నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఈ పర్యటనకు హాజరైన స్థానిక ప్రజలు కమిషనర్ స్పందనను అభినందించారు. అనేక నెలలుగా పట్టిన సమస్యలను స్వయంగా పరిశీలించి తక్షణ నిర్ణయాలు తీసుకుంటుండటంతో, నగర అభివృద్ధిపై ప్రజల్లో నమ్మకం నెలకొంది. ఇకపై ఆయా సూచనలు కార్యరూపం దాల్చితే ఖమ్మం నగరం మౌలిక వసతుల పరంగా మరింత అభివృద్ధి సాధించగలదన్నది వాస్తవం.

## ఏఐటియుసి పోరాట ఫలితం అంగన్వాడీలకు మే నెల మొత్తం సెలవులు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 30 (మహా):** ప్రస్తుతం మండుతున్న వేసవి ఎండల్లో అంగన్వాడీ కేంద్రాలకి చిన్నారులు, గర్భవతులు రాలేని పరిస్థితిని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేసిన పోరాటాల నేపథ్యంలో, తెలంగాణ రాష్ట ప్రభుత్వం ఐసీడీఎస్ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఐసీడీఎస్ చరిత్రలో వేసవి శెలవులు టెక్ హోమ్ రేషన్ పద్ధతిలో లబ్దదారులకు ఫీడింగ్ అందించి సెంటర్స్ కు రాకుండా సెలవలు ప్రకటించటం జరిగిందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ తెలియచేసారు. ఐసీడీఎస్ కమిషనర్ తో హైదరాబాద్ లో జరిగిన చర్చల్లో వారు సెలవులు ప్రకటించడం హర్షణీయమని ప్రసాద్ తెలిపారు.

## ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు...



**ఖమ్మం, ఏప్రిల్ -30,మహా:** రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి సిసిఎల్ఏ కమీషనర్, భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాలు ఉన్న 4 జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకొని, రెవెన్యూ సదస్సులను నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించామని అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ నూతన సిఎస్ రామకృష్ణారావుకు సింగరేణి సీఎండీ ఎన్. బలరాం శుభాకాంక్షలు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 30 (మహా):** రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించిన కె. రామకృష్ణారావును సింగరేణి సీఎండీ ఎన్.బలరాం బుధవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సంస్థ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. కె.రామకృష్ణారావు ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉంటూ సింగరేణి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఒకరిగా సంస్థ అభివృద్ధికి ఎంతగానో సహకరించారని తెలుపుతూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## జిల్లా పరిషత్ పాఠశాలల్లో మండల స్థాయిలో విజయభేరీ



**దమ్మపేట ,ఏప్రిల్ 30- మహా :** రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన షేక్ నాసియా 566మార్కులు సాధించి మండలంలో జడ్పీ పాఠశాలల కేటగిరీలో ప్రథమ స్థానంలో నిలిచారు. కాగా పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు ఉషారాణి , ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన సాధారణ ఫోటోగ్రాఫర్ యస్కే రెహమాన్ ఎంతో కష్టపడి తన కుమార్తె నాసియా ను చదివించడం పట్ల పట్టణానికి చెఃదిన పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదివి దమ్మపేట కీర్తిని మరెంతో పెంచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాసియా మాట్లాడుతూ నాకంటే తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు అధైర్య పడవద్దని , కష్టపడితే విజయం సునాయాసంగా లభిస్తుందన్నారు. నా విజయానికి కారకులైన తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా స్థాయి నీరు మరియు పారిశుద్ధ్య మిషన్ సమీక్షా సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 30 (మహా):** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి నీరు మరియు పారిశుద్ధ్య మిషన్ సమీక్షను బుధవారం ఐడిఓసి కార్యాలయం డి ఆర్ డి ఓ కార్యాలయం నందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లాలో నీరు మరియు పారిశుద్ధ్య అమలు, మరుగుదొడ్ల నిర్మాణం మరియు వినియోగం, ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ కార్యక్రమాల ద్వారా వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి సరఫరాలో తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఎద్దటి లేకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. జిల్లాలో భూగర్భ జలాల పెంపొందించేందుకుగాను జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు మరియు రైతు వేదికలు అన్నిటిలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ మరియు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఉపాధి హామీ పనులు జరుగు ప్రదేశాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, భూగర్భ జలాల అభివృద్ధి శాఖ ఏడి రమేష్, ఇరిగేషన్ ఈఈ అర్జున్ రావు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదిలో అంకంపాలెం ఆశ్రమ పాఠశాల ప్రభంజనం

- 575 మార్కులతో మండల ప్రథమ స్థానం సాధించిన వాడె మౌనిక
- 569 మార్కులతో మండల ద్వితీయ స్థానం సాధించిన సోయం స్రవంతి
- 00శాతం విద్యార్థులు ఉత్తీర్ణత
- ప్రత్యేక అభినందనలు తెలిపిన ఐటిడిఎ పి.వో. రాహుల్ , డి.డి. మణెమ్మ , ఎటిడబ్లువో చంద్రమోహన్
- హర్షం వ్యక్తం చేసిన పాఠశాల ఉపాధ్యాయులు ,గ్రామస్థులు






**దమ్మపేట ,ఏప్రిల్ 30 మహా :** రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన తెలంగాణా యస్.యస్.సి. (పదవతరగతి)2025 పరిక్షా ఫలితాలలో మండలంలోని అంకంపాలెం ఆశ్రమ గిరిజన బాలికలు తమ సత్తా చాటారు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో ఐటిడిఎ పరిదిలోని ఆశ్రమ గిరిజన విద్యార్థిని వాడే మౌనిక 600 మార్కులకు గాను 575 మార్కులు సాధించి మండలంలోనే ప్రథమ స్థానం లో నిలిచింది. అంతేగాక అదే పాఠశాల కు చెందిన సోయం స్రవంతి 569 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో ఐటిడిఎ పి.వో రాహుల్ ఫోన్ కాల్ ద్వారా విద్యార్థినిలకు , పాఠశాల ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అంతేగాక ఐటిడిఎ డిడి .మణెమ్మ ,ఏటిడివో చంద్రమోహన్ లు కూడా శుభాభినందనలు అందజేశారు. అంకంపాలెం హెచ్.ఎం. శారద ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినిలు అహర్నిశలు శ్రమించి వ్రాసిన పరిక్షలకు సరైన.ప్రతిఫలం దక్కిందన్నారు. ఇందుకోసం ప్రత్యేక శ్రద్ద కనబరచిన పాఠశాల సబ్జెక్టు టీచర్ల కు , ముఖ్యంగా పిఇటి నాగమణి ని ఈ సందర్భం గా అభినందించలేక పోతున్నానన్నారు. వారి అవిశ్రాంత కృషి కి ,విద్యార్థుల ఆత్మవిశ్వాసం ,పట్టుదల ,తోడైందన్నారు. వీటితో పాటుగా క్రీడలలో కూడా 2025 విద్యాసం వత్సరం లో మంచి ఫలితాలు సాధించామని , ఈ రకంగా ప్రతి ఒక్కరూ అందించిన సహకారం మేరకు విజయం సాధించామన్నారు. ప్రథమ స్థానం పొందని విద్యార్థులు కూడా నిరాశకు గురికావద్దని , విజయాన్ని స్పూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరూ ముందుకు సాగిపోవాలని ఆశీర్వదించారు. పాఠశాల లో ఉన్న మొత్తం విద్యార్థులు 101 మందికి 101 మంది పూర్తి గా ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యాప్రమాణాలను ఆశ్రమ పాఠశాల లో అత్యంత వైజ్ఞానికత వైపు మెరుగు పరచాలనే ధృఢ సంకల్పం తో విద్యార్థులకు విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధకనబరిచారు. ఆరోగ్యం గా ఉంటేనే విద్యార్థులు సక్రమంగా విద్యపై దృష్టి సారిస్తారని ఆశ్రమాలలో పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక మెనూ అందించారు. ఉదయం ,సాయంత్రం అధనపు డైట్ అందించి ,ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిక్షలు చేయిస్తూ చేసిన కృషి కి ప్రతిఫలం లభించినట్లైంది. ప్రత్యేక అధికారి ఉదయ భాస్కర్ , డిడి మణెమ్మ , ఎటిడబ్లువో చంద్రమోహన్ లకు పాఠశాల హెచ్.ఎం , ఉపాధ్యాయులు ,అభినందనలు తెలిపారు.

# పది ఫలితాల్లో గురుదేవ్ ప్రభంజనం










**చర్ల,మహా:** మంగళవారం విడుదలైన పది ఫలితాలలో గురుదేవ్ విద్యాలయ విద్యార్థులు తమ ప్రభంజనాన్ని కొనసాగించారు. గురుదేవ్ విద్యాలయంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో విద్యార్థులు నూరు ఉత్తీర్ణత సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. 53 మంది విద్యార్థులకు గాను 53 మంది ఉతీర్ణులవడమే గాక అందరూ ప్రథమ శ్రేణిలోనే పాసయ్యారని స్కూల్ యాజమాన్యం తెలిపారు. చెన్న దేవి భవ్యశ్రీ 600 మార్కులకు గాను 557 మార్కులు సాధించి ప్రథమ స్థానంలోనూ, కంచర్ల అమృత 541 మార్కులతో ద్వితీయ స్థానంలో, కరుకు ఉదయశ్రీ 533 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించడంలో కృషి చేసిన పదవ తరగతి ఉపాధ్యాయులను, తమ అకుంఠిత దీక్షతో శ్రమించి ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, నిరంతరం తమ సహకారాన్ని, తోడ్పాటును అందించిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు, అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం.వి సుబ్రహ్మణ్యం, జి.శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# బాలికల విజయగాథ!

**ఖమ్మం - మహా:** తెలంగాణ పదవ తరగతి ఫలితాలు రాష్ట్ర విద్యా రంగ నిర్మాణానికి అద్దంగా నిలిచాయి. ఒకవైపు అత్యుత్తమ విజయాలు సాధించిన జిల్లాలు ఉన్నప్పటికీ, మరొకవైపు ఆశించిన స్థాయికి వెనుకబడ్డ జిల్లాలు కనిపిస్తున్నాయి. ఇది జిల్లాల మధ్య విద్యా సమతుల్యత కొరవడుతున్న సంకేతం. 92.78 శాతం మొత్తం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో విద్యార్థుల ప్రగతి ఆశాజనకంగా ఉన్నా, జిల్లాల మధ్య గల వ్యత్యాసాలు సమగ్ర మదింపు కోరుకుంటున్నాయి. బాలికల అద్భుత ప్రదర్శన, ప్రభుత్వ పాఠశాలల మెరుగైన ఫలితాలు నూతన ఆశల్ని నింపుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి ఫలితాలు ఈ ఏడాది విద్యా రంగానికి ఒక మైలురాయిగా నిలిచాయి. ఈసారి రాష్ట్రవ్యాప్తంగా 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రాష్ట్రంలో మొత్తం 4,94,207 మంది పరీక్ష రాస్తే, 4,59,081 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇది గత సంవత్సరాలకంటే మెరుగైన విజయశాతం. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం %-% ఈ మూడింటి కలయిక ఫలితంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయి. ములుగు జిల్లా %-% రాష్ట్రంలోనే అత్యుత్తమ విజయాన్ని నమోదు చేసింది. 99.40 శాతం ఉత్తీర్ణత సాధించడం, అక్కడి విద్యా వ్యవస్థలో నిబద్ధత, ఉపాధ్యాయ శ్రమ స్పష్టంగా చెప్పకనే చెబుతోంది. తక్కువ వనరుల మధ్య విద్యార్థులు సాధించిన ఈ ఘనత రాష్ట్రానికి ప్రేరణగా నిలిచింది. మహబూబాబాద్, నల్గొండ, ఖమ్మం, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, నిర్మల్ వంటి జిల్లాలు కూడా 97% కు పైగా విజయశాతం నమోదు చేసి రాష్ట్రానికి గర్వకారణమయ్యాయి. ఈ జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలలనే ఆధారంగా విద్యార్థులు రాణించడమే విశేషం. అయితే మరోవైపు గద్వాల జిల్లా తీవ్ర ఆవేదన కలిగించే స్థాయిలో 69.77 శాతం మాత్రమే ఉత్తీర్ణత నమోదు చేసింది. రాష్ట్రంలో ఇది అత్యల్ప స్థాయి. ఇది అక్కడి విద్యా వనరుల లోపం, బోధనా నాణ్యతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. హైదరాబాద్ (85.53%), మహబూబ్‌నగర్, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, పెద్దపల్లి, జనగామ, కరీంనగర్ వంటి జిల్లాల్లో విజయశాతం సరాసరికి కిందగా ఉండడం ఆందోళన కలిగిస్తోంది. బాలికల విజయగాథ: ఈ ఏడాది



బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురం 91.32 శాతంతో రాణించారు. ఇది మహిళా విద్య ప్రాధాన్యతను, సమాజంలో వస్తున్న మార్పును ప్రతిబింబిస్తోంది. ఈ సందర్భంగా బాలికలకు మరింత విద్యా వనరులు, భద్రత, ప్రోత్సాహం పెంచాల్సిన అవసరం ప్రభుత్వానికి గుర్తించదగిన అంశం. ప్రభుత్వ పాఠశాలలు మారుతున్న దృశ్యం: గతంలో ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే వెనుకబడినట్టుగా చెప్పబడిన ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు విజయవంతంగా విద్యార్థులను ఉత్తీర్ణులుగా తయారుచేస్తున్నాయి. ఉపాధ్యాయుల నిరంతర శిక్షణ, డిజిటల్ పాఠాలు, విద్యా వాలంటీర్ల సహకారం, ముఖ్యంగా మానవ వనరుల వినియోగం ప్రభుత్వ పాఠశాలల విజయానికి దోహదం చేసింది. పునర్వ్యవస్థీకరణకు అవసరం: గద్వాల వంటి జిల్లాల్లో ప్రత్యేక విద్యా అభివృద్ధి ప్రణాళికలు తీసుకురావాలి. ఉపాధ్యాయుల తగిన సంఖ్య నియామకాలు, మౌలిక వసతుల విస్తరణ, తల్లిదండ్రుల్లో చైతన్యం కల్పించే కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది. పైగా, జిల్లాల మధ్య సమాన విద్యా వనరుల నిబద్ధతతోనే విద్యా రంగానికి స్థిర పునాదులు వేసే అవకాశం ఉంటుంది. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ఖమ్మం జిల్లా తన స్థానాన్ని మరింత బలంగా నిలబెట్టుకుంది. జిల్లా మొత్తంగా 97.28 శాతం ఉత్తీర్ణత నమోదు చేయడం విశేషం. ఇది రాష్ట్ర సగటు కంటే నాలుగు శాతాలు ఎక్కువ. ఇది ఖమ్మం జిల్లాలోని విద్యా పరిపక్వతకు నిదర్శనం. ప్రభుత్వ పాఠశాలలే ప్రధానంగా ఉండే ఈ జిల్లాలో విద్యార్థులు చూపిన ఉత్తమ ప్రతిభ ఆచార్యులు మరియు తల్లిదండ్రుల కృషికి తాంబూలం వేస్తోంది.

### నక్సలిజం ప్రభావాన్ని తిరస్కరిస్తూ విద్యామార్గం

**98.93 శాతం ఉత్తీర్ణతతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానాల్లో ఒకటిగా నిలిచింది. అటవీ ప్రాంతాలు, సున్నిత ప్రాంతాలుగా పేరున్న ఈ జిల్లాలో విద్యార్థులు సాధించిన విజయాన్ని చిన్నపరిచే అవకాశమే లేదు. భద్రాచలం, మణుగూరు, అశ్వాపురం, చింతూరు, దమ్మపేట వంటి మండలాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల నుంచే అధిక శాతం విద్యార్థులు ఈ విజయాన్ని సాధించారు.**

## దళిత మహిళను కాబట్టే నాకు అన్యాయం చేశారు



**మహా భద్రాచలం:** భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఛాంబర్ ముందు మంగమ్మ అనే దళిత మహిళా నిరసన చేపట్టింది. వివరాలలోకి వెళ్తే.. వెంకన్న అనే వ్యక్తి చాలా సంవత్సరాలుగా రామాలయంలో విధులు నిర్వహిస్తూ... అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. ఆ కుటుంబానికి న్యాయం చేయాలని అతని తల్లి మంగమ్మకు రామాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇచ్చారు. అయితే కొంతకాలం కిందట ఒక భక్తునకు సంబంధించిన గోల్డ్ బ్రాస్లెట్ ఆలయ ప్రాంగణంలో పడిపోయుంది. స్వీపర్ గా పనిచేస్తున్న మంగమ్మ చెత్తతో పాటు డస్ట్ బిన్లో పడేసింది. అనంతరం సి సి కెమెరాలు ద్వారా పరిశీలించగా.. మంగమ్మను భద్రతా సిబ్బంది అడగడంతో, చెత్తను పరిశీలించగా బ్రాస్లెట్ దొరికింది. తీసుకుని వెళ్లి ఆలయ అధికారులకు అప్పజెప్పింది. కానీ కావాలనే చెత్తలో ఎత్తుకుని వెళ్ళావ%శీ%టూ మంగమ్మకు పనిస్మెంట్ కింద మూడు నెలలు సస్పెండ్ చేస్తున్నట్లు చెప్పారని,.తన తప్పు లేకపోయినా అధికారుల ఆదేశాలను గౌరవించి 3 నెలలు విధులకు దూరంగా ఉన్నా మూడు నెలలు పూర్తి అయ్యాక తన ఉద్యోగం గురించి అడిగితే.. నీకు ఉద్యోగం ఎందుకు ఇవ్వాలి..? నీకు దిక్కున్న చోట చెప్పుకో మని ఈ ఓ అనడంతో... మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో మంగమ్మ బుధవారం రామాలయం ఈ ఓ ఛాంబర్ ముందు బైటాయించి నిరసన వ్యక్తం చేసింది. దళిత మహిళను కాబట్టే ఈ ఓ నన్ను ఇబ్బందులకు గురించేస్తూ, దొంగతనం చేశానని ఆరోపిస్తున్నారని వాపోయింది. తనకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటుంది.

## సత్తా చాటిన సర్కార్ బడులు



**కారేపల్లి, మహా:** పదోతరగతి ఫలితాల్లో సర్కార్ స్కూళ్లు సత్తా చాటాయి. బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో 9 పాఠశాలలో నూరు శాతం ఫలితాలు సాధించాయి. మండలంలోని మూడు ప్రయివేటు పాఠశాలలు సైతం నూరుశాతం ఫలితాలను నమోదు చేశాయి. మండలవ్యాప్తంగా 98.62 శాతం ఫలితాలు వచ్చాయి. మాదారంలోని జవహర్ దయాళ్ అంగ్లో వేదిక్ విద్యాలయం విద్యార్ధులు చాగంటి సాయిమాన్విత 574, ఆర్.దత్తాత్రేయ 563 మార్కులు సాధించి మండల మొదటి, రెండో ర్యాంకులు సాధించారు. గాంధీనగర్ గిరిజన గురుకుల విద్యార్ధి బోడ చరణ్ 559, మోడల్ స్కూల్ విద్యార్ధి పోలోజు యశ్వంత్ 559 మూడో ర్యాంకు సాధించారు. తర్వాత స్ధానాలలో గేటుకారేపల్లి అశ్రమ పాఠశాల విద్యార్ధి తేజావత్ నిఖిల 557, నిర్మల స్కూల్ విద్యార్ధి ఏ.శ్రీహిత 553, మోడల్ స్కూల్ విద్యార్ధులు బానోత్ రమ్య 550,భూక్యా కోటేశ్వరి 545, జడ్పీహెచ్‌ఎస్ విద్యార్ధి మాలోత్ చక్రధర్ నాయక్ 533, కేజీబీవీ విద్యార్ధి సెగ్గం సమీరా 525, ఉసిరికాయలపల్లి ఆశ్రమపాఠశాల విద్యార్ధి 515, జడ్పీహెచ్‌ఎస్ పేరుపల్లి విద్యార్ధి అల్లెం లలితబ్లెస్సీ 508, శ్రీ సరస్వతి విద్యాలయం విద్యార్ధి 500 మార్కులు సాధించారు. కారేపల్లి మోడల్ స్కూల్ నూరుశాతం ఫలితాలతో పాటు 500 మార్కులు పైబడి 20 మంది విద్యార్ధులు సాధించి సత్తాచాటారు. పరీక్షలకు 509 మంది విద్యార్ధులు హాజరు కాగా 502 మంది విద్యార్ధులు ఉత్తీర్ణత సాధించి కేవలం 7 గురు ఫెయిల్ అయ్యారు.

## ఆపరేషన్ కగార్‌పై ట్రైబల్ ఫోరం నిరసన

**కారేపల్లి, మహా:** కర్రె గుట్టలపై ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం హత్యాకాండను సాగిస్తుందని ఆదివాసీ ట్రైబల్ ఫోరం రాష్ట్ర నాయకులు అలెం గురవయ్య ఆరోపించారు. బుధవారం కారేపల్లి మండలం పేరుపల్లిలో ఆదివాసీ ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి కగార్ ఆపరేషన్ నిరసించారు. 15రోజులుగా కర్రెగుట్ట ప్రాంతంలో 15 వేల మంది సైనిక, పోలీస్ బలగాలతో చేపడుతున్న ఏకపక్ష దాడులు, నిర్బంధాలతో ఆదివాసీసు బిక్కుబిక్కు మంటు గ్రామాలు వదిలి వెళు



_న్నారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదివాసీలను అటవీ ప్రాంతం నుండి వెళ్లగొట్టి అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు చేతిలో పెట్టాలని కుట్రలో భాగమే కగార్ ఆపరేషన్ ఉద్దేశమన్నారు. ఛత్తీస్‌గడ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కర్రెగుట్టలపై చుట్టూ మోహరించిన భద్రత దళాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ ఫోరం నాయకులు ఆలెం చంద్రయ్య, సమ్మయ్య, దనసరి శీను, వెంకన్న, కోటయ్య, నాగేశ్వరరావు, మంగమ్మ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## గిరిజన మహిళ నిరాహార దీక్ష



**మహా భద్రాచలం:** పట్టణంలోని మనుబోతుల చెరువు ప్రాంతానికి చెందిన ఒక గిరిజన మహిళ కట్నం కోసం తన అత్త, ఆడబిడ్డలు హింసించి వేదిస్తున్నారని తన ఇద్దరు పిల్లలతో కలిసి ఇంటి ముందు నిరాహార దీక్ష చేపట్టింది. అత్తింటి వారి నుండి తనకు ప్రాణహాని ఉందని, తనకు న్యాయం చేయాలంటూ రాజేశ్వరి అనే గిరిజన మహిళ అధికారులను వేడుకుంటూ.. ఎండలోనే దీక్షకు దిగింది.

మహా పత్రిక
ANN తెలుగు

# ధాన్య కొనుగోళ్లు జరగాలి..

**ఖమ్మం, ఏప్రిల్ -30,మహా:** రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్య కొనుగోళ్లు పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్, ధాన్య కొనుగోళ్లపై తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు త్వరగా చెల్లింపులు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కొనుగోలు వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసేలా చూడాలని అన్నారు. యాసంగి పంటకు గాను జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటివరకు 83 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, దీనికి గాను రైతులకు 85 కోట్ల 30 లక్షల రూపాయల చెల్లింపులు కూడా పూర్తి చేశామని, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద మరో 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని అధికారులు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్స్ కు తరలించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ కోతలు ఉండడానికి వీలులేదని, రైతులకు ఎక్కడ



నష్టం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగుల కొరత రాకుండా చూసుకోవాలని అన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాలు ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని, ఖచ్చితంగా రైతులు తూర్పార పట్టి ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చే విధంగా చూడాలని అన్నారు. తహశీల్దార్లు రోజు కనీసం ఒక ధాన్య కొనుగోలు కేంద్ర సందర్శన చేయాలని, కొనుగోలు కేంద్రంలో ఎంత మేర ధాన్యం కొన్నది, ఎంత మేర మిల్లులకు తరలించింది, గన్ని బ్యాగులు ఎన్ని తీసుకున్నది, ఎన్ని గన్ని బ్యాగులు వాడింది, ఇంకా గన్ని బ్యాగులు అవసరం తదితర వివరాలన్నీ తెలుసుకొని, లోతుపాట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు ఉంటే స్థానికంగా పరిష్కరించాలని, స్థానికంగా పరిష్కారం చేయలేకపోతే వెంటనే పై అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, డిసిఓ గంగాధర్, కల్లూరు ఆర్డీవో రాజేందర్ గౌడ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, తహశీల్దార్లు, ఏపీఎంలు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తే సహించేది లేదు

**మహా భద్రాచలం:** రైతులు, వ్యవసాయ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలకులే కారణమని ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్ సభ కేంద్ర కన్వీనర్ కె.రంగారెడ్డి ఆరోపించారు. బుధవారం



భద్రాచలంలో జరిగిన ఐక్య రైతు సంఘం ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల స్థాయి మహాసభలు జరగగా రంగారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సభకు అధ్యక్షత మునిగేలా శివ ప్రశాంత్, కాలం సుక్కయ్య వ్యవహరించారు. ఈ సభలో రంగారెడ్డి మాట్లాడుతూ రైతాంగం సరైన గిట్టుబాటు ధర లేక ఆదాయాలు పెరగక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వ్యవసాయాన్ని వీడుతున్నారని ఆవేదన చెందారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీలన్నీ గాలికి వదిలేసారని రంగారెడ్డి ఆరోపించారు. దీని ఫలితంగానే రైతాంగం కష్టాలని సమస్యలను ఎదుర్కొంటున్నారని విమర్శించారు. వ్యవసాయ కార్మికులు కూడా సరైన పనులు లేక సరైన ఆదాయం లేక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల పస్తులు ఉంటున్నారని అన్నారు.

## గాదెపాడులో మా ఇంటి మణిదీపం

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం గాదెపాడులో జిల్లాకలెక్టర్ ముజామ్మిల్ఖాన్ ఆదేశాలతో మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గాదెపాడులో పండగ సంధ్య వెంకన్న దంపతులకు ఆడ బిడ్డ పుట్టటంతో ఆకుటుంబాన్ని



సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్ కే.నవీన్‌బాబు, ఎంపీడీవో జీ.సురేందర్‌లు దంపతులను శాలువతో సన్మానించి స్వీటు, అందజేసే దృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్ల పట్ల వివక్షలేకుండా ప్రభుత్వ కల్పించిన సౌకర్యాలతో ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పీ.గీతారాయి, జీపీ కార్యదర్శి కృష్ణ, ఏడబ్ల్యూటీఎస్ ఎస్కె.మైబూబీ, కే.రమణమ్మ వైద్య, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ప్రజల గొంతెండడానికి మంత్రి తుమ్మలే కారణం

**మహా భద్రాచలం:** మిషన్ భగీరథకు నీటి కొరత తుమ్మల పుణ్యమేనని, జిల్లా ప్రజల గొంతెండడానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కారణమని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. మే డే ఏర్పాట్లు పరిశీలనలో భాగంగా భద్రాచలం



వచ్చిన పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు బండారు చంద్రావు భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ,అశ్వాపురం మిషన్ భగీరథ మంచినీటి నిల్వ కేంద్రం నుండి సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా 9000 క్యూసెక్కుల నీటిని గోదావరికి గండి కొట్టి సాగర్ కాలువకు తరలింపు చేయడం వల్ల జిల్లాలో మంచినీటి కొరత ఏర్పడిందని జిల్లా ప్రజలకు మంచినీటి కొరత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుణ్యమేనని విమర్శించారు. గోదావరి నదిలో నీరు నిల్వ లేకపోవడంతో వారం రోజులపాటు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించడం సాధ్యం కాదని అధికారులు పేర్కొంటున్నారని అన్నారు. ముందు చూపు లేకుండా గోదావరి నదికి గండి కొట్టి సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా సాగర్ కాలువకు నీరు తరలించడం వల్ల మంచి నీటి కొరత ఏర్పడిందని ఆయన అన్నారు.. మంత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తున్నారని ఇది సరైనది కాదని అన్నారు.. జిల్లా ప్రజలకు నష్టం కలిగించే విధంగా గోదావరి నీటిని తరలించుకుపోతే చూస్తూ ఊరుకునేది లేదని సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి కే బ్రహ్మచారి అన్నవరపు సత్యనారాయణ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా,బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఓ ప్లాంట్‌కు మంచినీటి పైప్ లైన్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 30 (మహా):** సింగరేణి ఏరియాలో త్రీ ఇంక్లైన్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కాలేజ్ సూపర్డెంట్ రాధ మోహన్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగుల నిమిత్తం ఆర్ఓ ప్లాంట్ ను నిర్మించామని, ప్లాంటుకు త్రాగు నీటి కొరకు ఏర్పాటుచేసిన బోరు నుండి వస్తున్న నీటి ద్వారా తరచుగా ఆర్ఓ ప్లాంట్ పాడవుతుందని కొత్తగూడెం ఏరియా



జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజును అభ్యర్థించారు. అందుకు సానుకూలంగా స్పందించిన కొత్తగూడెం ఏరియా జిఎం త్రాగునీటి పైప్ లైన్ ను ఏర్పాటు చేయాలని సంబంధిత సివిల్ అధికారులకు ఆదేశించారు. దాదాపు లక్ష రూపాయల వ్యయంతో రామవరం ఏరియాలోని పంజాబ్ గడ్డ నుండి సింగరేణి నూతన త్రాగునీటి పైప్ లైన్ ఏర్పాటు చేసినట్లుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తెలిపారు . అలాగే ఈ యొక్క త్రాగునీటి పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేసిన ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ మరియు వారి బృందాన్ని అభినందించారు.

## ఉపాధిహామి పథకం ఉద్యోగులు సమస్యలను పరిష్కరించండి

**కూసుమంచి, ఏప్రిల్ 30, మహా:** గ్రామస్థాయిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధిహామి పథకం అధికారులు, ఉద్యోగుల



సమస్యలు పరిష్కరించాలని కూసుమంచి మండలంలో పనిచేస్తున్న ఆ శాఖ ఉద్యోగులు, అధికారులు కోరారు. బుధవారం కూసుమంచి ఎంపీవో రామచంద్రయ్య కి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించటం తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మా న్యాయమైన సమస్యలను పరిష్కరించి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గత 2006 సంవత్సరం నుండి 20 సంవత్సరాలుగా మండల పరిషత్ పరిధిలో ఉపాధి కూలీలకు నిత్యం అందుబాటులో ఉంటూ కేవలం ఉపాధి హామీ పనులను కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాల అమలులో మా వంతుగా పనిచేస్తున్నామని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న మమ్ములను, మా సేవలను గత ప్రభుత్వాలు గుర్తించకపోవడం చాలా బాధాకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం సరైనా సమయంలో వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అప్పారావు, ఈ సి కరుణ, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్, భవాని, రవికాంత్, కంప్యూటర్ ఆపరేటర్స్ నరసింహారావు, తులసీ పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
1-5-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# సింగరేణి ప్రభావంతో తీవ్రంగా బాధపడుతున్నాం

## నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఎమ్మెల్యేకి వినతి

**మణుగూరు, మహా:** సింగరేణి ప్రభావంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని రాజుపేట,విఠల్ రావు నగర్, పీకే వన్, బాపనగుంట గ్రామాలు ప్రజలు తమగోడుని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి విన్నవించారు. ప్రతిరోజు సింగరేణి బ్లాస్టింగ్ తో ఇల్లులు దెబ్బతిన్నాయని, గోడలు బీటల వారి , క్రాకులు వచ్చాయని, దుమ్ము ధూళి ఇండ్ల మీద పడడం, చెట్ల మీద పడడంతో మంచినీరు కూడా కాలుష్యం అయిపోయిందని, ప్రతిరోజు గ్రామాలలో ఏదో ఒక సమస్యతో రోగాల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నామన్నారు. సింగరేణి కోసం భూములు ఇచ్చే రైతుల ఇల్లు కూడా ఉన్నాయని ,కేవలం 50 మీటర్ల దూరం నుండే మా గ్రామ పక్క నుంచి సింగరేణి ఎఫెక్ట్ జరుగుతుందని, ఇంత దగ్గరగా బ్లాస్టింగ్ జరిగితే ఈ గ్రామాలలో మేము ఎలా జీవించాలని వారు అన్నారు. 1 కిలోమీటర్, 2 కిలోమీటర్ల దూరం నుంచే బ్లాస్టింగ్ జరిగితే ఇండ్లు ఊగిపోతున్నాయని, అలాంటిది 50 మీటర్ల దూరంలో బ్లాస్టింగ్ జరిగితే మేము ఎలా నివసించగలమన్నారు. కావున స్పందించి కలెక్టర్,అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి , మాకు పరిహారం ఇప్పించి ,మమ్మల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించి, మమ్మల్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్గ్యాల సుధాకర్, ఏఐటియుసి మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, రాజుపేట ,విట్టల్ రావు నగర్ , గ్రామస్తులు ఐయితన బోయిన వెంకన్న, బొజ్జ సదానందం, శ్రీకాకుళం వీరమల్లు, రాజయ్య, రాములు పాల్గొన్నారు.

# ఫలించిన బీఆర్ఎస్ పోరాటం: ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం - మహా:** దేశవ్యాప్తంగా జనాభా లెక్కలను సేకరించేటప్పుడు,దాంతో పాటుగా కులాల గణనను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వకంగా స్వాగతించారు. ఇది బీఆర్ఎస్ విజయమని,బీసీల ఐకమత్యానికి ఒక ప్రబల నిదర్శనమని వ్యాఖ్యానించారు. అనాదిగా అన్ని రంగాలలో తీవ్ర అన్యాయాలకు, అణిచివేతకు గురవుతున్న బీసీల పక్షాన బీఆర్ఎస్ నిలబడి పోరాటాలు చేసిన ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తమిళనాడులో బీసీల సంక్షేమం, అభ్యున్నతికి అమలవుతున్న కార్యక్రమాలు,పథకాలను బీఆర్ఎస్ ప్రతినిధి బృందం ఆ రాష్ట్రంలో పర్యటించి అధ్యయనం చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో చోటు చేసుకున్న తప్పిదాలను ఎండగడుతూ బీఆర్ఎస్ ఉద్యమించిందని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పించి తీరాల్సిందేనన్న బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు. తమ పార్టీ బీఆర్ఎస్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మొదటి నుంచి కూడా అణగారిన వర్గాలకు కొండంత అండగా ఉంటున్న సందర్భాలను ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు. రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే ఎస్సీ రిజర్వేషన్స్ వర్గీకరణకు అనుకూలంగా, చట్టసభలలో మహిళలు, బీసీలకు రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడమే కాక కేసీఆర్ స్వయంగా ప్రధాని నరేంద్రమోడీని కలిసి వినతిపత్రం అందించడాన్ని.. బీఆర్ఎస్ మంత్రులు, ఎంపీలు పలుమార్లు లేఖలు రాయడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. అలాగే, ఢిల్లీ వేదికగా పలుమార్లు ధర్నాలు చేపట్టి,సభలు, సమావేశాలు నిర్వహించి ఓబీసీల ఐక్యతను దేశానికి చాటి చెప్పామని ఎంపీ వద్దిరాజు వివరించారు. కులగణన చేపట్టే సందర్భంగా ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా,తప్పిదాలు జరుగకుండా పారదర్శకంగా,పకడ్బంధీగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభలలో 33%, తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎంపీ రవిచంద్ర ప్రధాని నరేంద్రమోడీని కోరారు. అలాగే, తెలంగాణలో మంత్రివర్గ విస్తరణను వెంటనే చేపట్టి ఖాళీగా ఉన్న ఆరింటిలో నాలుగు పదవులను బీసీలకే కేటాయిస్తూ ప్రాధాన్యత శాఖలు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.

# పది ఫలితాలలో దమ్మపేట మండలం ఘనవిజయం

**దమ్మపేట ,ఏప్రిల్ 30 -మహా :** దమ్మపేట మండల వ్యాప్తంగా మొత్తం 5 పరిక్షా కేంద్రాలలో 746 మంది విద్యార్థులు పదవ తరగతి పరిక్షలకు హాజరయ్యారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలై న పది ఫలితాలను పరిశీలిస్తే మండలంలోని వివిద పాఠశాలల నుండి 2025 విద్యా సంతవ్సరానికి గాను రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 746 మంది పరిక్షలకు హాజరయ్యారు. కాగా వారిలో 744మంది ఉత్తీర్ణత సాధించారు. మండల విద్యాశాఖాధికారి కీసరి లక్ష్మీ తెలిపిన వివరాల ప్రకారం మొత్తం బాలురు 420 ,బాలికలు 326 మంది హాజరయ్యారు. వీరిలో బాలికలు మొత్తం పాసయ్యారు. ఇద్దరు బాలురు ఫెయిల్ అయ్యారు. దీంతో మండలంలో 99.7 శాతంగా పది ఫలితాలు నమోదయ్యాయి. ఆశ్రమ గిరిజన పాఠశాల అంకంపాలెం నుండి ఇంగ్లీష్ మీడియంలో మండల వ్యాప్తంగా 575మార్కులతో ప్రధమస్థానం , 569 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. సప్లిమెంటరీ పరిక్షలకు హాజరయ్యే విద్యార్థులు జూన్ 3 వ తేదీ నుండి ,13 వ తేదీ వరకు నిర్వహించబడతాయని ఆమె తెలిపారు.

# భూభారతి చట్టం రైతులకు అర్జున ఆయుధం



**కామేపల్లి, మహా :** మహా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి రైతులకు అర్జున ఆయుధముగా పకడ్బందీ అమలు చేయడం గొప్ప విషయం అని త్వరలోనే రైతులందరికీ సరిహద్దులు గుర్తింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని భూభారతి సునీల్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రాం రెడ్డి గోపాల్ రెడ్డి స్థానిక ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు,బుధవారం మండల పరిధిలోని కొత్త లింగాలగ్రామం లోని ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టంపై నిర్వహించిన సదస్సులో వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14 న అమల్లోకి తీసుకువచ్చిన భూభారతి చట్టం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సదస్సులో స్థానిక తహసిల్దార్ సుధాకర్ వ్యవసాయ పరపతి సంఘాల అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,దనియాకుల హనుమంతరావు, స్థానిక రైతులు గుజ్జలపూడి రాంబాబు తమలపాటి సత్యం, భావుసింగ్, స్థానిక మాజీ ఎంపీటీసీలు,సర్పంచులు పాల్గొన్నారు

# పది ఫలితాలలో వైరా మధు విద్యాలయందే హవా



**వైరా,ఏప్రిల్ 30 మహా :** అనుభవం మాట్లాడింది, అనుభవంతో ఫలితాలను శాసించింది ఫలితాలలో ఖమ్మం జిల్లా,వైరా మధు విద్యాలయం మెరిసింది. చదువుల తల్లి పులకించింది. 48 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో విద్యార్థుల ప్రగతి ధ్యేయంగా నిరంతరం తపిస్తూ తానేమిటో మరోసారి పరీక్షా ఫలితాలలో నిరూపించింది మధు విద్యాలయం. ఎస్ ఎస్ సి - 2025 ఫలితాలలో మధు విద్యాలయం విజయకేతనం ఎగురవేశారు. స్థానిక వైరా మధు విద్యాలయంలో బుధవారం ప్రకటించిన ఎస్ ఎస్ సి ఫలితాలలో 587 మార్కులతో వైరా మండలంలో ప్రధమ స్థానం, జిల్లా స్థాయిలో ఐదో స్థానంతో విజయకేతనాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా మాధవి విద్యాసంస్థల సెక్రటరీ మల్లెంపాటి వీరభద్ర రావు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించడం జరిగింది. అలాగే మధు విద్యాసంస్థల కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఎంతటి విజయా విజయాన్ని అయినా సాధించగలరని, కృషి, పట్టుదల, మొక్కవోని దీక్షతో అనుకున్న లక్ష్యాలను సాధించగలరని ప్రశంసించడం జరిగింది.

# పది ఫలితాల్లో ప్రభుత్వ బడుల ప్రభంజనం..




**కూసుమంచి, ఏప్రిల్ 30, మహా:** పదోతరగతి ఫలితాల్లో ప్రభుత్వ బడులు ప్రభంజనం సృష్టించాయి. మొత్తం 10 ప్రభుత్వ స్కూళ్ళు ఉండగా మూడు స్కూళ్ళో నూరు శాతం ఫలితాలు వచ్చాయి.. 547 మార్కులతో కూసుమంచి హైస్కూల్ విద్యార్థిని మండల టాపర్ గా నిలిచింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పది ఫలితాల్లో 10 ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు సాధించాయి. మండలంలోని మూడు ప్రయివేటు పాఠశాలలు సైతం నూరుశాతం ఫలితాలను నమోదు చేయడం గమనార్హం. మండల వ్యాప్తంగా 91.67 శాతం ఫలితాలు వచ్చాయి. కూసుమంచి హైస్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు మండల స్థాయిలో ఫస్ట్, సెకండ్ స్థానంలో నిలిచారు. ఈ ఏడాది మొత్తం 504 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 462 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.